# బ్యాంకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కూసుమంచి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో వివిధ బ్యాంకులు అందించే సేవలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ సంచాలకుడు చిన్మయ్‌కుమార్, జనరల్ మేనేజర్ ఎం.జి సుప్రభాత్ సూచించారు. ఎస్బీఐ ఆధ్వర్యంలో నేలపట్లలో గురువారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన శిబిరం నిర్వహించారు. చిన్మయ్ కుమార్, సుప్రభాత్‌తోపాటు ఆర్బీఐ ఎల్‌డీవో చేతన్ గోరేకర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ప్రతి ఖాతాదారుడు తమ ఖాతాలను కేవైసీ చేయించుకోవాలని సూచించారు. బ్యాంకుల ద్వారా అనేక బీమా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. డీఆర్‌డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ జయశ్రీ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు మైక్రో ఫైనాన్స్ కంపెనీల విష వలయంలో పడొద్దన్నారు. ఎస్బీఐ డీజీఎం వినోద్‌కుమార్, రీజినల్ మేనేజర్ బి.రాజశేఖర్, కూసుమంచి బ్రాంచి మేనేజర్ ఎన్. శ్రీనివాస్, జిల్లాలోని వివిధ బ్యాంకుల బాధ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేనేజర్ ఎం.జి సుప్రభాత్, చిత్రంలో చిన్మయ్‌కుమార్, గోరేకర్